తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్త పత్రిక
23-07-2026
బుధవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 165
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



# ఇది రెండోసారి..!

- ఏసీబీ వలకు చిక్కిన రెడ్‌కో జనరల్ మేనేజర్, టీజీఎస్‌పీడీసీఎల్ డీఈ ముత్యం వెంకటరమణ
- రూ.100 కోట్లకు పైగా అక్రమాస్తుల గుర్తింపు
- 7 ఏళ్ల క్రితం 3 కోట్లు, ఇప్పుడు వంద కోట్లకు పైనే..
- నివాసాలు, కార్యాలయాలపై ఏసీబీ మెరుపు దాడులు
- హైదరాబాద్ సహా 15 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు
- 2019లో సైబర్ సిటీలో రూ.25 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన చరిత్ర
- గత కేసు విచారణలో ఉండగానే డిప్యూటేషన్‌పై రెడ్‌కోలోకి..
- రెండేళ్లలోనే వంద కోట్ల అక్రమ సంపాదన
- పిఎం కుసుమ్ పథకంలో భారీ కుంభకోణం..
- సబ్సిడీలు, డిపిఆర్ ఆమోదం పేరుతో రైతుల నుండి దోపిడీ

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

తెలంగాణ విద్యుత్ శాఖలో డివిజనల్ ఇంజినీర్ (డీఈ)గా పనిచేస్తున్న ఒక ఉన్నతాధికారి ఏడేళ్ల కాలంలో రెండోసారి ఏసీబీ దాడుల్లో చిక్కడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. గతంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికి కోట్లాది రూపాయల అక్రమాస్తులతో పట్టుబడిన చరిత్ర ఉన్న ఆ అధికారి.. అదే కేసు కొనసాగుతుండగానే అత్యంత ప్రాధాన్యత ఉన్న పదవిలోకి డిప్యూటేషన్‌పై వెళ్లడం, అక్కడ ఏకంగా రూ.100 కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టడం అధికారుల అవినీతి దాహానికి అద్దం పడుతోంది. తెలంగాణ పునరుత్పాదక ఇంధనాభివృద్ధి సంస్థ (రెడ్‌కో)లో జనరల్ మేనేజర్‌గా ఉన్న టీజీఎస్‌పీడీసీఎల్ డీఈ ముత్యం వెంకటరమణ నివాసాలు, కార్యాలయాలపై బుధవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఏకకాలంలో రాజధాని హైదరాబాద్‌తో పాటు

మిగతా 2వ పేజీలో..

# ఆర్టిజన్ల సమస్యలపై టీజీఎస్‌పీడీసీఎల్ ఎదుట మహాధర్నా



- మాటిచ్చి తప్పడమేంటని సర్కారును నిలదీసిన ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలకే విలువ లేదా అంటూ తీవ్ర ఆగ్రహం
- ఐఏఎస్ అధికారుల అహంకార ధోరణి వీడాలని హెచ్చరిక..
- సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా భవన్ ముట్టడిస్తామని హెచ్చరిక

2



# నిరసన తెలిపితే పాశవిక దాడులా?

- రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న కేంద్రం
- నిందితులను శిక్షించకుండా విద్యార్థులపై దాడులా?
- కేటీఆర్ బినామీ సంస్థపై బీజేపీకి ఎందుకంత ప్రేమ?
- నరేంద్ర, ధర్మేంద్ర దేశాన్ని దోచుకుంటున్నారు
- కొడంగల్ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## ప్రతిపక్ష నేతల అరెస్టు రాజ్యాంగాన్ని అవమానించడమే

2

- డిప్యూటీ సీఎం భట్టి ఆధ్వర్యంలో హన్మకొండలో నిరసన

# భూసేకరణ పూర్తయ్యాకే టెండర్లు

- మున్సిపల్ అభివృద్ధి పనులపై అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ ప్రాజెక్టులపై సమీక్ష
- శాఖల మధ్య సమన్వయంతో అనుమతులు వేగవంతం చేయాలని సూచన
- మన్మోహన్ సింగ్ విగ్రహం, నిర్మాణ నమూనాలను పరిశీలించిన సీఎం

3



## నన్ను దెబ్బ తీయడానికి కుట్రలు

- పేర్లు వేరు అయినా బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే
- కొడంగల్‌లో 1,96,620 ఓట్లు ప్రక్షాళన
- వారి ఓట్లన్నీ నమోదు చేయించాలి
- ఎస్ఐఆర్ పై బీఎల్ఏల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

3

# రాష్ట్రంలో 'పవర్ కట్ అనేదే లేదు

- 7 వేల మెగావాట్ల డిమాండ్‌ను తట్టుకున్నాం
- వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన డిమాండ్
- 2 వేల మెగావాట్ల జల విద్యుత్ నిలిచినా నిరంతర సరఫరా
- పటిష్టవంతమైన విద్యుత్ వ్యవస్థతోనే సాధ్యమైంది
- ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష



**హన్మకొండ, జూలై 22, సిరి న్యూస్ :**

ఎల్ నినోతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన విద్యుత్ డిమాండ్, పడిపోయిన జల విద్యుత్ ఉత్పత్తితో ఒకేసారి ఏడు వేల మెగావాట్ల అదనపు భారాన్ని మన విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని ఉప ముఖ్యమంత్రి,

మిగతా 3వ పేజీలో..

# సీసీఐ పునరుద్ధరణపై మీ వైఖరి ఏంటి?

- జిల్లా అభివృద్ధికి సిమెంట్ ఫ్యాక్టరీ అతి ముఖ్యం
- సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ నేత కెటిఆర్ లేఖ

**హైదరాబాద్, జూలై22, సిరి న్యూస్:**

ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఆదిలాబాద్ అభివృద్ధికి సీసీఐ పునరుద్ధరణ కీలకమని.. రూ.250 కోట్ల రాష్ట్ర వాటాతో పునరుద్ధరణ సాధ్యమేనని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడమే జాప్యానికి కారణమన్న కేటీఆర్ సీసీఐ పునరుద్ధరణపై రేవంత్ ఇచ్చిన

మిగతా 3వ పేజీలో..



# సూపర్ ఎల్ నినోతో అప్రమత్తంగా ఉండాలి

- తాగునీటి పరిరక్షణకు ముందస్తు చర్యలు అవసరం
- రైతులు ఆరుతడి పంటల సాగుకు మొగ్గు చూపాలి
- యూరియా పంపిణీకి పారదర్శక వ్యవస్థ
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

2



# రాహుల్ ది దేశ వ్యతిరేక వైఖరి

- గాంధీ భవన్ ముట్టడికి బీజేపీ పిలుపు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్ట్



**హైదరాబాద్, జూలై 22, సిరి న్యూస్ :**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక, విచ్ఛిన్నకర రాజకీయాలను

మిగతా 3వ పేజీలో..



## క్షేత్రస్థాయిలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలందించాలి..!

- అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలి
- సేవలను సమర్థవంతంగా తీర్చిదిద్దాలి
- క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి
- టీజీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ పాటిల్
- ఆగస్టు 10న జరిగే తదుపరి సమీక్ష నాటికి లక్ష్యాలు పూర్తి చేయాలి
- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక

2

# హాస్పిటల్ నుంచి ట్రైనీ ఐపీఎస్ డిశ్చార్జి

- లైంగిక వేధింపుల కేసులో దర్యాప్తు కొనసాగింపు
- కోలుకోవడంతో ఆసుపత్రి నుంచి విడుదల
- ఆరోపణలపై స్పందించేందుకు నిరాకరణ
- బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసిన షీ టీమ్
- ఎఫ్ఐఆర్ రద్దు పిటిషన్‌పై విచారణ సోమవారానికి వాయిదా

3



# బీఆర్ఎస్ పాలనలో ప్రజల గోడు వినేవారే లేరు

- 'ముఖాముఖి'తో ప్రజల సమస్యలకు పరిష్కారం
- క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి
- ప్రధాని మోదీ, విద్యామంత్రి ప్రధాన్ రాజీనామా చేయాలి
- రెవెన్యూ మంత్రి పొంగులేటి

2



# ప్రతిపక్ష నేతల అరెస్టు రాజ్యాంగాన్ని అవమానించడమే

**హన్మకొండ, జూలై 22, సిరి న్యూస్ :**

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద యువతపై పోలీస్ దమనకాండను వ్యతిరేకిస్తూ ప్రధాని నివాసం వద్ద నిరసన చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలను కేంద్ర ప్రభుత్వం అ□రెస్టు చేయడాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖండించారు. ఈమేరకు హన్మకొండ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ, హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పలువురు పార్టీ నాయకులతో కలిసి భట్టి విక్రమార్క బుధవారం నిరసన తెలిపారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఢిల్లీలో యువతపై జరిగిన పోలీస్ దమనకాండను వ్యతిరేకిస్తూ ప్రధాని నివాసం వద్ద శాంతియుతంగా నిరసన తెలిపిన ప్రతిపక్ష నేతలను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని తీవ్రంగా అవమానించడమేనని భట్టి అన్నారు. 'నీట' ప్రశ్నా పత్రాల లీకేజీతో దేశంలోని కోట్లాదిమంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ అక్రమాలపై ప్రశ్నిస్తూ ఆందోళన చేస్తున్న అమాయక విద్యార్థులు, ఆడపిల్లల పట్ల పోలీసులు విచక్షణారహితంగా వ్యవహరించి, లాఠీఛార్జి చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. పరీక్ష పత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వ అరాచక పాలన సాగుతోందని, ప్రశ్నించిన వారిపై దాడులు, అరెస్టులు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశ యువత భవిష్యత్తు కోసం, విద్యా వ్యవస్థను కాపాడుకోవడానికి రాహుల్ గాంధీ దిక్సూచిలా నిలిచి పోరాడుతున్నారన్నారు. లాఠీలతో విద్యార్థుల గొంతును, అరెస్టులతో రాహుల్ గాంధీ పోరాటాన్ని ఆపలేరని, కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆఖరి వరకు పోరాడతాయని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థను రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ చేపడుతున్న ఈ పోరాటానికి దేశంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

**విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరు కొనసాగుతుంది : మంత్రి పొంగులేటి**

విద్యార్థులకు మద్దతుగా పోరాడుతున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ నేతలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, అజారుద్దీన్, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర కాంగ్రెస్ నాయకులు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరమ్మ విగ్రహం నుండి లోక్ భవన్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తన అసమర్థతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మంత్రి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా దేశ యువతకు క్షమాపణలు చెప్పాలని, 'నీట' పేపర్ లీక్‌తో 21మంది విద్యార్థుల మరణాలకు బాధ్యత వహిస్తూ విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, విద్యార్థులపై లాఠీచార్జికి కారణమైన హోంమంత్రి అమిత్ షాని మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# ఆర్టిజన్ల సమస్యలపై టీజీఎస్‌పీడీసీఎల్ ఎదుట మహాధర్నా

**హైదరాబాద్, జూలై 22 (సిరి న్యూస్):**

ఆర్టిజన్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ రావు మండిపడ్డారు. బుధవారం విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు తమ హక్కుల సాధన కోసం హైదరాబాద్‌లోని టీజీఎస్‌పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ముందు నిర్వహించిన మహాధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మూడు నెలల క్రితం ఆర్టిజన్లతో చర్చలు జరిపిన సందర్భంలో, ఆర్థిక భారం లేని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎనర్జీ సెక్రటరీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇంతవరకు మోక్షం లభించలేదని నాగేశ్వర్ రావు విమర్శించారు. ప్రజాపాలనలో మంత్రులు చెప్పిన మాటలకే విలువ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. కార్మికులతో చర్చించకుండా ఎనర్జీ సెక్రటరీ అహంకారపూరితంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, ఐఏఎస్ అధికారులు ప్రజలకు సేవ చేసేలా ఉండాలి కానీ బెదిరించేలా ఉండకూడదని హితవు పలకారు. ఆర్టిజన్ కార్మికుల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. తాము కోరుతున్నది గొంతెమ్మ కోరికలు కాదని, కేవలం ఏపీఎస్‌ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని మాత్రమేనని స్పష్టం చేశారు. మూడు నెలలుగా అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతోనే పోరాట బాట పట్టామని, అవసరమైతే లక్ష మందితో కుటుంబాలతో కలిసి ప్రజా భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. రెగ్యులర్ ఉద్యోగులంతా తమతో కలిసి రావాలని జేఏసీ నేత సాయిలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, బాల్ రెడ్డి, మున్నాలాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఆర్టిజన్ కార్మికులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# క్షేత్రస్థాయిలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలందించాలి..!

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ మరియు విశ్వసనీయ విద్యుత్ సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని టీజీఎస్‌పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశించారు. బుధవారం సంస్థ పరిధిలోని 21 సర్కిళ్ల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ సేవలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా, వినియోగదారుల సేవలు, రెవెన్యూ వసూళ్లు, నెట్‌వర్క్ బలోపేతం, భద్రతా చర్యలు, వ్యవసాయ విద్యుత్, సోలార్ కనెక్షన్లు, నెట్‌వర్క్ మ్యాపింగ్, మోడల్ సబ్‌స్టేషన్ల అభివృద్ధిపై ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రతి అధికారి కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సీఎండీ జితేష్ వి. పాటిల్ సూచించారు. వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, అక్కడికక్కడే వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నాణ్యమైన సరఫరా అత్యంత కీలకమని.. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, వ్యవసాయ మరియు పారిశ్రామిక రంగాలకు నిరంతరాయంగా విద్యుత్ అందేలా చూడాలని పేర్కొన్నారు. టిజిఎస్పీడిసియల్ 21 సర్కిళ్ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్లను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం లేదా అనవసర జాప్యం జరిగితే బాధ్యులైన అధికారులపై కఠిన పరిపాలనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల పెండింగ్ దరఖాస్తులను శాస్త్రీయ ప్రణాళికతో పరిష్కరించి, అవసరమైన ప్రాంతాల్లో అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. కమర్షియల్ కేటగిరీలోని కొత్త కనెక్షన్లు, అంచనాలు, వర్క్ ఆర్డర్లు, సాంకేతిక అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి వేగవంతమైన సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ శాఖలు, వాణిజ్య వినియోగదారులు మరియు ఇతర బకాయిదారుల నుండి విద్యుత్ బాకీల వసూళ్లను వేగవంతం చేయాలని సీఎండీ ఆదేశించారు. విద్యుత్ చోరీ, అనధికార కనెక్షన్లు, నిబంధనలకు విరుద్ధంగా బహుళ మీటర్ల వినియోగాన్ని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సర్కిల్‌లో కలెక్షన్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలన్నారు. దాంతోపాటు 33 కేవీ, 11 కేవీ లైన్లు, డీటీఆర్‌లు, స్ట్రక్చర్ కోడ్ మ్యాపింగ్, వినియోగదారుల డిజిటల్ మ్యాపింగ్‌ను వేగవంతం చేసి ఐటీ వ్యవస్థతో అనుసంధానించాలని, మోడల్ సబ్‌స్టేషన్ల అభివృద్ధిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి స్కాడా వంటి ఆధునిక సాంకేతికతను జోడించాలని ఆదేశించారు.





# నిరసన తెలిపితే పాశవిక దాడులా?

**కొడంగల్, జూలై 22, సిరి న్యూస్ :**

'నీట్' పేపర్ లీక్‌పై పోరాటం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరించిన వైఖరిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపితే పాశవిక దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి, పోలీసుల పాశవిక దాడులపై కొడంగల్‌లో ముఖ్యమంత్రి నాయకత్వంలో బుధవారం భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. 'నీట్' పేపర్ లీక్‌తో బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని సీఎం విమర్శించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను అమ్ముకుని ఆ పార్టీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేసి, 'నీట్' పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సిందిపోయి జంతర్‌మంతర్ వద్ద శాంతియుత నిరసన తెలిపిన విద్యార్థులపై పాశవికంగా దాడి జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించకుండా పోయారన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్, ప్రియాంకలు ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పాశవికంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. పాశవిక దాడితో రాహుల్ గాంధీ రక్తం చిందిందంటూ దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదని చెప్పారు. ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. బాంబు దాడితో శరీరం ముక్కలైనా దేశ సమైక్యత కోసం ప్రాణాలిచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా సోనియా గాంధీ ప్రధాని పదవి తీసుకోలేదని, కనీసం మంత్రి పదవి కూడా తీసుకోలేదని తెలిపారు. మన్మోహన్ సింగ్‌ను ప్రధానిని చేసి త్యాగనిరతిని చాటుకున్న గొప్ప వ్యక్తి సోనియా గాంధీ అని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని గుర్తు చేశారు. ప్రజా స్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగంలో కల్పించిన హక్కు అన్నారు. పేపర్ లీక్‌పై పార్లమెంటులో చర్చ జరగకుండా ప్రధాని అడ్డుకున్నారని విమర్శించారు. దేశాన్ని దోచుకుంటున్న నరేంద్ర, ధర్మేంద్ర ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఇద్దరూ కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో 2019లో ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని గుర్తు చేశారు. ఆ సంస్థ 27 మంది విద్యార్థుల ప్రాణాలు బలిగొన్నదన్నారు. అనుభవం, అర్హత లేకపోయినా రాజకీయ ఒత్తిళ్లతో ఆనాడు కేటీఆర్ తన బినామీ సంస్థ గ్లోబరీనాకు ప్రాజెక్టును అప్పగించారన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పప్పులు ఉడకవని ఆ సంస్థ కోయెంప్ట్ ఎడ్యుకేషన్‌గా పేరు మార్చుకుని సంస్థ కేంద్రం వద్దకు వెళ్లిందని తెలిపారు. ఢిల్లీ బీజేపీ వాళ్లతో మాట్లాడుకుని వాళ్లకు కేటీఆర్ కాంట్రాక్టు ఇప్పించారని, 'నీట' నిర్వహించడంతో వాళ్లకు దొంగతనం చేయొచ్చన్న ధైర్యం వచ్చిందని ఆరోపించారు. సీబీఎసఈలో అక్రమాలు, 'నీట్' పేపర్ లీకేజ్‌పై విద్యార్థులు నిరసన తెలిపారన్నారు. విద్యార్థులు, యువత పక్షాన నిలిచి మోదీపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

**అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ**

రాహుల్, ప్రియాంకలతోపాటు విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండిస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొడంగల్‌లో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఉదయం తన నివాసంలో ఎసఐఆర్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరారు. రాహుల్ గాంధీపై జరిగిన దాడి చిత్రాలతో కూడిన బ్యానర్‌తో ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులతో కలిసి కాలినడకన అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సూపర్ ఎల్ నినోతో అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం, జూలై 22, సిరి న్యూస్ :**

సూపర్ ఎలినినో ప్రభావం 1977 కరవు కంటే తీవ్రంగా ఉండే అవకాశముందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉన్నందున తాగునీటిని పొదుపుగా వినియోగించాలని, రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులు ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఖమ్మం అర్బన్లోని వి.వెంకటాయపాలెం డీప్ కట్ వద్ద గోదావరి జలాల పరిస్థితిని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్‌తో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం అధికారులు, ఇంజినీర్లతో సమావేశమై తాగునీటి సంరక్షణ, గోదావరి జలాలను ఖమ్మం వైపు మళ్లించే కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు పరిమితంగా ఉన్నందున ప్రతి చుక్క నీటిని పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. రైతులు వరి, మిర్చి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని కోరారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు జిల్లాకు అందుతున్నాయని, రాజీవ్ కాలువ షట్టర్లను మూసివేసి నీటిని తిరిగి ఖమ్మం వైపు మళ్లించే ప్రయోగం కొనసాగుతోందన్నారు. అవసరమైతే డీప్కట్ నుంచి మంచుకొండకు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పశ్చిమా సియా యుద్ధాల ప్రభావంతో యూరియా ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్న మంత్రి, రైతులకు పారదర్శకంగా ఎరువులు అందించేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ను ప్రవేశపెట్టిందన్నారు. రాజకీయ ప్రచారాలను నమ్మకుండా ప్రభుత్వ సూచనలు పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగిస్తూ జూన్2027 వరకు తాగునీటి అవసరాలు తీర్చేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగు కష్టతరమవుతుందని హెచ్చరిస్తూ, అధికారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని రైతులకు సూచించారు. అనంతరం మంత్రి ఖమ్మం నగరం లోని 3, 4, 5 డివిజన్లలో యూఐడీఎఫ్ నిధులతో రూ.175 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సిఇ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, డీపీఓ రాంబాబు, వివి పాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో ప్రజల గోడు వినేవారే లేరు

**హైదరాబాద్, జూలై 22, సిరి న్యూస్ :**



పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలకులకు ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి అవకాశం ఉండేదికాదని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రుల కూడా ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదని అన్నారు. గాంధీ భవన్‌లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో బుధవారం పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసూచనల మేరకు ప్రతి వారం క్యాబినెట్‌లో ఒక మంత్రి ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తు వీలైనంతవరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈరోజు నిర్వహించిన ముఖాముఖిలో చాలా వరకు ఇండ్ల గురించి దరఖాస్తులు వచ్చాయన్నారు. పేదవారి ఆత్మగౌరవానికి చిహ్నమైన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ ప్రభుత్వంలోనే తమ సొంతింటి కల నెరవేతుందనే ఆశతో ప్రజలు ఉన్నారు. వారి ఆశలకు అనుగుణంగా తమ ప్రభుత్వం మొదటి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలు మొత్తం 7 లక్షల ఇండ్లను మంజూరు చేసిందన్నారు. గడచిన పది సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదలకు అరకొరగా నగరానికి 3040 కిలోమీటర్ల దూరంలో ఇండ్లు నిర్మించిందని ఫలితంగా తమ జీవనోపాధి దెబ్బతింటుందన్న ఆందోళనతో పేదలు ఆ ఇళ్లల్లో అడుగుకూడా పెట్టలేదన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా పేదవాడు పుట్టి పెరిగిన చోటే నివాసం కల్పించాలన్న ఆలోచనతో నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు నిర్మించబోయే ఇండ్ల విలువ 40 నుంచి కోటి రూపాయిల వరకు ఉంటుందని ఇంటి స్థలంలో వాటా కూడా కల్పిస్తున్నామని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్‌గా 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఈ ఇండ్ల కోసం మీసేవ, వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భూములకు సంబంధించిన వచ్చిన దరఖాస్తుల్లో పరిష్కరించగలిగిన అన్నింటికీ పరిష్కారం చూపిస్తామన్నారు. దేశంలో యువతను దెబ్బతీసిన 'నీట్లీ' కేజీపై శాంతియుతంగా ఢిల్లీలో ధర్నా చేస్తున్న యువతపైన, మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలపై లాఠీఛార్జి చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేక పార్లమెంటును పలుమార్లు వాయిదా వేయడం, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ చేతకానితనాన్ని ఎత్తిచూపుతుందన్నారు. తక్షణమే ప్రధాని మోదీ, మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఇది రెండోసారి..!

**మొదటిపేజీ తరవాయి**

15 ప్రాంతాల్లో దాడులు నిర్వహించి భారీగా నగదు, దస్త్రాలు, ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

**అప్పుడు 3 కోట్లు.. ఇప్పుడు ఏకంగా 100 కోట్లు**

తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో టెక్నికల్ డీఈగా పనిచేస్తున్న సమయంలో ముత్యం వెంకటరమణ సైబర్ సిటీలో ఒక కాంట్రాక్టర్ వద్ద రూ.25 వేల లంచం తీసుకుంటూ డిసెంబర్ 13, 2019న ఏసీబీకి పట్టుబడ్డాడు. అప్పట్లో నిర్వహించిన దాడుల్లో లెక్కల్లో చూపని 60 తులాల బంగారం, రూ.26 లక్షల నగదు, రూ.3 కోట్ల విలువైన ఆస్తి పత్రాలు లభించాయి. నాటి కేసు నుండి ఆయన ఇంకా విముక్తి పొందకముందే, రెండేళ్ల క్రితం రెడ్‌కో ఉన్నతాధికారుల అండదండలతో డిప్యూటేషన్‌పై రెడ్‌కో జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అక్కడ దొరికిందే అవకాశం అన్నట్లుగా రెండేళ్ల వ్యవధిలోనే ఆయన అక్రమాస్తులు ఏకంగా రూ.100 కోట్లకు పైగా ఎగబాకడం విద్యుత్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



**'కుసుమ్' పథకమే ఆదాయ వనరు..**

కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన పిఎం కుసుమ్ సోలార్ పథకం మంజూరు, సబ్సిడీల కేటాయింపుల్లో భారీ అక్రమాలు జరిగినట్లు ఏసీబీ విచారణలో తేలింది. రైతుల ప్లాంట్ల డిపిఆర్ ఆమోదానికి రూ.2 లక్షల వరకు, ప్లాంట్ల సింక్రనైజింగ్‌కు రూ.10 లక్షల వరకు లంచాలు డిమాండ్ చేసి వసూలు చేసినట్లు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. పనులు అప్పగించడంలో, సోలార్ టెండర్ల ఖరారులో బినామీ కంపెనీలకు కట్టబెట్టి దండుకున్నట్లు వెల్లడైంది. విస్తుపోయే విషయమేమిటంటే.. దక్షిణ డిస్కమ్‌లో పనిచేసే ఈ డీఈతో పాటు మరికొందరు అధికారులు కలిసి స్వయంగా ఒక బినామీ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ కంపెనీనే ఏర్పాటు చేసి, కుసుమ్ పథకం రైతులకు ఆ ట్రాన్స్‌ఫార్మర్లనే బలవంతంగా అంటగట్టినట్లు విచారణలో బయటపడింది.

**మరో ముగ్గురిపై ఏసీబీ కన్ను**

రెడ్‌కో వీసీ అండ్ ఎండిగా అనిల బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఈ సంస్థ అవినీతికి నిలయంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఏసీబీ కేసు ఉన్న వెంకటరమణతో పాటు మరో ఇద్దరు మహిళా అధికారులను డిప్యూటేషన్‌పై తెచ్చుకుని ఈ దందాను సాగించినట్లు సమాచారం. ప్రభుత్వం ఇటీవల కలెక్టరేట్లు, పాఠశాలలపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల బాధ్యతలను రెడ్‌కోకు అప్పగించడంతో ఈపీసీ కాంట్రాక్టర్ల వద్ద పెద్ద ఎత్తున ముడుపులు స్వీకరించినట్లు తేలడంతో, ప్రభుత్వం ఎండి అనిలాను అనూహ్యంగా బదిలీ చేసింది. ఈ కుంభకోణంలో వెంకటరమణతో పాటు హస్తం ఉన్న మరో ముగ్గురు అధికారులపై కూడా ఏసీబీ నిఘా పెట్టిందని, త్వరలోనే వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

# భూసేకరణ పూర్తయ్యాకే టెండర్లు

**హైదరాబాద్, జూలై 22, సిరి న్యూస్:**

హైదరాబాద్‌లో చేపడుతున్న మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ కమిషనరేట్‌ల పరిధిలో కొనసాగుతున్న ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.

**భూసేకరణకు ప్రాధాన్యం**

ఎలాంటి అభివృద్ధి పనులకైనా భూసేకరణ ప్రక్రియ పూర్తికాకుండా టెండర్లు పిలవొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. భూసేకరణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక అధికారిని ఇప్పటికే నియమించినట్లు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ కమిషనరేట్‌ల పరిధిలోని ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు త్వరగా లభించేలా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.

**విగ్రహం, భవన నమూనాల పరిశీలన**

సైబరాబాద్ పరిధిలో ఏర్పాటు చేయనున్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహం, దానికి సంబంధించిన జంక్షన్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని హెచ్ఎండీఏ అధికారులకు సీఎం సూచించారు. అలాగే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ నూతన భవన నమూనా, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నమూనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. నగరంలో కొనసాగుతున్న అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నమ్మించి వంచించాడు..

- **నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఎయిర్‌లైన్స్ ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచారం**

**హైదరాబాద్, జూలై 22, సిరి న్యూస్ :**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పనిచేస్తున్న ఓ ప్రైవేట్ విమానయాన సంస్థ క్యాబిన్ క్రూ ఉద్యోగినిపై ఆమెను విధులకు తీసుకెళ్తున్న క్యాబ్ డ్రైవర్ అత్యాచారానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధితురాలి నమ్మకాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో క్యాబిన్ క్రూగా పనిచేస్తున్న బాధితురాలు జూలై 20న డ్యూటీ కోసం క్యాబ్‌లో శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరింది. క్యాబ్ డ్రైవర్ ఎర్రపోగు ప్రశాంత్ కుమార్ మార్గమధ్యంలో వాహనాన్ని దారి మళ్లించి విమానాశ్రయం సమీపంలోని నిర్మాణంలో ఉన్న ఓ పాఠశాల వద్ద నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అనంతరం టాయిలెట్‌కు వెళ్లి వస్తానని చెప్పి వాహనం దిగిన అతడు తిరిగి వచ్చి బాధితురాలిపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు.

**వేగంగా స్పందించిన పోలీసులు**

ఘటన అనంతరం తీవ్ర ఆందోళనకు గురైన బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అవుట్‌పోస్ట్ పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారంతో నిందితుడు ప్రశాంత్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో అతడు నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం అతడిని రిమాండ్‌కు పంపింది. ఈ ఘటనతో శంషాబాద్ విమానాశ్రయం పరిసరాల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఉద్యోగుల రవాణా కోసం ఏర్పాటు చేసే క్యాబ్ సేవల్లో భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రాహుల్ ది దేశ వ్యతిరేక వైఖరి

**మొదటిపేజీ తరువాయి**

ఎండగడుతూ బీజేపీ రాష్ట్ర శాఖ బుధవారం చేపట్టిన గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమంతో నాంపల్లిలోని రాష్ట్ర కార్యాలయ పరిసరాలు ఉద్రిక్తంగా మారాయి. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు నాయకత్వంలో సీనియర్ నాయకులు, యువమోర్చా, కార్యకర్తలు భారీ ర్యాలీగా గాంధీ భవన్ వైపు బయలుదేరగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. పోలీసులకు వ్యతిరేకంగా బీజేపీ నినాదాలతో రాష్ట్ర కార్యాలయ ప్రాంగణం దద్దరిల్లింది. ఈ సందర్భంగా రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు కీలక సమావేశాలు జరుగుతున్న సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన రాహుల్ గాంధీ సభను బహిష్కరించి వీధి నాటకాలకు తెరలేపారని విమర్శించారు. 'నీట్' లీకేజీ అంశంపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ చర్చ నుంచి పారిపోయిన రాహుల్ గాంధీ ప్రధాని నివాసం ముట్టడికి దిగడం ఆయన అపరిపక్వతకు, చట్టసభల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం పురోగమిస్తుంటే తట్టుకోలేక రాహుల్, కేజ్రీవాల్‌ల ప్రేరణతో విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని విడగొట్టేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. గతంలో షాహీన్ బాగ్ రైతు ఉద్యమాన్ని ఏ విధంగానైతే దేశవ్యతిరేక శక్తులు హైజాక్ చేశాయో నేడు 'సిజేపి' పేరుతో జరుగుతున్న ధర్నా కూడా అదే తరహాలో సాగుతోందని రామచందర్ రావు ఆరోపించారు. ఢిల్లీలో నిరసనకు దిగిన వారిలో అసలు 'నీట' విద్యార్థులే లేరని, కేవలం యాంటీ సోషల్, అల్ట్రా లెఫ్ట్ మూకలను జమ చేసి ఆందోళనలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నిరసనల్లో ఆర్టికల్ 370 పునరుద్ధరణతోపాటు చైనా, పాకిస్తాన్‌లకు మద్దతుగా దేశ వ్యతిరేక నినాదాలు చేయడం దిగ్భ్రాంతికరమన్నారు. ఇతర దేశాల నుంచి వస్తున్న కోట్లాది విదేశీ సొమ్ము మాయలో పడి రాహుల్ గాంధీ విదేశీ ఏజెంట్‌లా మారి బంగ్లాదేశ్, నేపాల్ తరహాలో యువతను రెచ్చగొట్టే



కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అయితే భారతీయ యువత దేశ భక్తి కలిగిన వారని, దేశం కోసం ప్రాణాలిస్తారు తప్ప ఇలాంటి కుట్రలకు లొంగరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సాగిస్తున్న ఈ విధ్వంసకర రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ¾ పోరాటం కొనసాగుతుంతుందని, పోలీసుల అరెస్టులకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు.

**రామచందర్‌రావును బేషరతుగా విడుదల చేయాలి : బండి సంజయ్**

తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు. రాష్ట్రంలో పాలక పక్షం తీరు దారుణంగా ఉందని, అధికారంలో ఉండి ధర్నాలు, నిరసనలతో శాంతిభద్రతలను ఉల్లంఘిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ తీరు చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే అరెస్టు చేస్తారా అంటూ పాలకపక్షాన్ని ప్రశ్నించారు. 'నీట'పై పార్లమెంటులో చర్చకు ప్రభుత్వం సిద్ధం అంటూ దమ్ముంటే కాంగ్రెస్ నేతలు చర్చకు సిద్ధం కావాలి అని సవాల్ విసిరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అరెస్టును మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా ఖండించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ధర్నాలు, రాస్తారోకోలతో పాలనను పక్కన పెట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ తీరుకు ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. 'నీట్' అంశంపై పార్లమెంటులో చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తున్నదని దుయ్యబట్టారు.

# ట్రాన్స్‌కో డీఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, జూలై 22, సిరి న్యూస్ :**

ట్రాన్స్‌కో డిప్యూటీ ఇంజనీర్ ముత్యం వెంకటరమణ నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన తొమ్మిది ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. మాదాపూర్‌లోని నివాసంలో రెండు ప్రత్యేక బృందాలు దాదాపు 12 గంటల పాటు తనిఖీలు చేపట్టాయి. ఈ సోదాల్లో నగదు, కీలక పత్రాలు, బంగారం, వజ్రాభరణాలు, విదేశీ మద్యం బాటిళ్లతో పాటు కియా, మహీంద్రా, బలెనో కంపెనీలకు చెందిన మూడు కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ముత్యం వెంకటరమణ రెడ్‌కోలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

**భార్య పేరుతో భారీ ఆస్తులు**

సోదాల్లో ముత్యం వెంకటరమణ భార్య స్వప్న పేరుతో భారీ స్థాయిలో ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆంజనేయనగర్, మూసాపేట్ ప్రాంతాల్లో 10 ఫ్లాట్లు, నాలుగు రెసిడెన్షియల్ ఫ్లాట్లు, జీ ప్లస్ 3 వాణిజ్య భవనాలు, ఖానామెట్ గుట్టల బేగంపేట్‌లో జీ ప్లస్ 5 వాణిజ్య భవనం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

**గతంలో లంచం కేసులో అరెస్ట్**

2019లో రూ.26 లక్షల లంచం తీసుకుంటూ ముత్యం వెంకటరమణ ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన కార్యకలాపాలపై నిఘా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. విద్యుత్ శాఖలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన సమయంలో అక్రమాస్తులు కూడబెట్టినట్లు వచ్చిన ఆరోపణలపై ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఆస్తుల వివరాలను పరిశీలిస్తూ మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ వెల్లడించింది.

# రాష్ట్రంలో 'పవర్ కట్ అనేదే లేదు

**మొదటిపేజీ తరువాయి**

విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) ప్రధాన కార్యాలయంలో విద్యుత్ రంగ ప్రగతిపై ఆయన బుధవారం సమీక్షించారు. సాధారణంగా వర్షాకాలంలో 11 వేల మెగావాట్లుగా ఉండే పీక్ డిమాండ్ అనూహ్యంగా 16,500 మెగావాట్లకు చేరడం, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ (హైడల్ పవర్) నిలిచిపోవడం డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థపై తీవ్రమైన షాక్ లాంటి ఒత్తిడిని తెచ్చిందని భట్టి విక్రమార్క చెప్పారు. అయినప్పటికీ విద్యుత్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి, ముందుచూపుతో పక్కా ప్రణాళికలను అమలు చేయడం వల్లే ఈ సంక్లిష్ట పరిస్థితులను దాటుకుని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామన్నారు. ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని కాళేశ్వరం, దేవాదుల, సీతారామ వంటి బృహత్తర ఎత్తిపోతల పథకాలతోపాటు వర్షాభావంతో రైతులు బోర్ వెల్స్ ఎక్కువగా వాడటం వల్ల పెరిగిన విద్యుత్ అవసరాలను ప్రభుత్వం విజయవంతంగా తీర్చగలిగిందన్నారు. రాష్ట్రంలో 'పవర్ కట్' అనేదే లేదని, వర్షాలు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల స్తంభాలు, లైన్లపై చెట్లు కూలినప్పుడు మాత్రమే తాత్కాలికంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, దీనిని ప్రజలు పవర్ కట్‌గా భావించవద్దని స్పష్టం చేశారు. 'ప్రజా బాట', 'పొలం బాట' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అధికారులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అభినందించారు. గతంలో ఎక్కువ వడ్డీలతో తెచ్చిన పాత రుణాలను 'రీస్ట్రక్చరింగ్' చేయడం ద్వారా సంస్థల రుణ భారం తగ్గించి, ఎన్‌పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్‌లను దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. వైద్యారోగ్య శాఖ 108 అంబులెన్స్ సేవల తరహాలోనే విద్యుత్ సేవా ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లతోపాటు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా విద్యుత్ అంబులెన్స్ వాహనాలను రంగంలోకి దించామన్నారు. వినియోగదారులు ఉచిత టోల్ ఫ్రీ నంబర 1912కు ఫోన్ చేయగానే కృత్రిమ మేధస్సు(ఏఐ) సాంకేతికత ద్వారా సమాచారాన్ని స్వీకరించి ఆటోమేటిగ్గా క్షణాల్లో సమాచారాన్ని ఆంబులెన్స్ సిబ్బందికి చేరవేస్తుందని, మెసేజ్ ఆధారంగా నిమిషాల వ్యవధిలోనే ఆంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను తక్షణమే పరిష్కరిస్తుందని వివరించారు. విద్యుత్ వ్యవస్థకు మూలస్తంభాలైన లైన్‌మెన్, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని ఉద్ఘాటిస్తూ విధి నిర్వహణలో అనుకోకుండా ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు రూ.1.20 కోట్ల బీమా సౌకర్యాన్ని కల్పించామని వివరించారు. అలాగే లైన్ క్లియరెన్స్ సమయంలో ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన సేఫ్టీ కిట్లు, యూనిఫారాలు అందించినట్లు తెలిపారు. మరోవైపు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న 53 లక్షల కుటుంబాల బిల్లుల మొత్తాన్ని ఆర్థిక శాఖ డిస్కంలకు చెల్లిస్తోందని తెలిపారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఏటా అయ్యే రూ.14,000 కోట్ల సబ్సిడీ నిధులను కూడా ఆర్థిక శాఖ నేరుగా డిస్కంలకు విడుదల చేస్తోందని వెల్లడించారు.

**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు**

సమీక్షకు తొలుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి నక్కలగుట్ట హనుమకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. వాజ్‌పేj□YT కాలనీలో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం, ఆర్ అండ్ బీ క్వార్టర్స్‌లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం, విద్యుత్ నగర్‌లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ వద్ద 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం, నూతన సర్కిల్ కార్యాలయ భవనం హనుమకొండ, ఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం 5వ అంతస్తు ప్రారంభోత్సవాలు జరిపారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీ 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. సమావేశంలో పాల్గొన్న దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ కలెక్టర్ సత్య శారద. జీడబ్ల్యూఎంసీ¾ కమిషనర్ వెంకన్న పాల్గొన్నారు.

**'ఎల్ నినో'పై కేటీఆర్‌కు అవగాహన లేదు : భట్టి**

'కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు' అంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.టి.రామారావు చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికాలో చదువుకున్న, పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు ప్రపంచ వాతావరణ మార్పులు 'ఎల్ నినో' ప్రభావంపై కనీస అవగాహన లేకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్ నినో ప్రభావం వల్లే కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, నిపుణులు వివరిస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణకు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫసిఫిక్ మహాసముద్రానికి ముఖ్యమంత్రి వెళ్లి ఏమైనా విపత్తులు సృష్టిస్తే ఇక్కడ కరువు వచ్చిందా అని ప్రశ్నించారు. అంతటి జ్ఞానం లేకుండా కేటీఆర్ మాట్లాడటం చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదన్నారు. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తాం కానీ, దుర్మార్గమైన ఆలోచనలతో విషప్రచారం చేయవద్దు అని హితవు పలికారు. పదేళ్ల అధికార దుర్వినియోగంతో దోపిడీ చేసిన సొమ్ముతో ఏర్పాటు చేసుకున్న పత్రికలు, ఛానళ్ల ద్వారా ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు బురదజల్లుతున్నారని, ఈ అబద్ధపు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని గొప్పలు చెప్పుకున్నారు..కేవలం 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు మూడేళ్లకే ఎందుకు కుంగిపోయాయి అని నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీశ్ రావును నిలదీశారు. కాళేశ్వరం కంటే ఎగువన గత కాంగ్రెస్ హయాంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 20 టీఎంసీల సామర్థ్యంతో నేటికీ నిటారుగా, సురక్షితంగా ఉండి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నదని తెలిపారు. అలాగే ఆరు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కూడా గోదావరి ఉధృతికి చెక్కుచెదరకుండా నిలబడిందని గుర్తుచేశారు. అదే గోదావరి నది.. అదే ఇసుక పునాదిపై కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా సురక్షితంగా ఉండగా బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం పరిధిలోని మేడిగడ్డ బ్యారేజీ కేవలం మూడేళ్లలోనే ఎందుకు కుంగిపోయిందని ప్రశ్నించారు. సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

# నన్ను దెబ్బతీయడానికి కుట్రలు

**కొడంగల్, జూలై 22, సిరి న్యూస్ :**

కొడంగల్ ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదంతోనే తనకు రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో తనను దెబ్బతీయాలంటే కొడంగల్‌లోని తన పునాదులు కూల్చాలని చూస్తున్నారని ఆరోపించారు.పేర్లు వేరైనా బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనన్నారు. ఎస్ఐఆర్ ఫారంలో వివరాలు నమోదు చేసుకున్న అనంతరం ఆ కార్యక్రమంపై కార్యకర్తలు, నాయకులు, బీఎల్ఏలకి బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొడంగల్‌లో కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించాలని చూస్తున్నారని, ఇంట్లో పొగ పెడితే రేవంత్ రెడ్డి బయటకు రాకుండా ఉంటారని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎదురు నిలబడలేక దొంగదెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారన్నారు. 119 నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు రోజుకు 18 గంటలు పనిచేసినా తనకు సమయం సరిపోవడం లేదన్నారు. కొడంగల్‌లో కుట్రలు చేసేవారిని బొంద పెట్టే బాధ్యత మీపై ఉందని అన్నారు. ఆగస్టు 3 వరకు ఎస్ఐఆర్ గడువు ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తం ఓట్లలో ఇప్పటివరకు 1,96,620 ఓట్లు ప్రక్షాళన అయ్యాయని, ఇంకా నమోదు చేసుకోనివారి సంఖ్య 54,635 అంటే మొత్తం ఓట్లలో ఇంకా 22 శాతం ఉందని ఆయన తెలిపారు. ఆ ఓట్లను తొలగించే ప్రమాదం పొంచి ఉందని, వారందరినీ తిరిగి నమోదు చేయించాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని చెప్పారు. ఓటు పోగొట్టుకుంటే గుర్తింపు ఉండదు.. కార్యకర్తగా ఇంటింటికీ వెళ్లి ఓటరు వెరిఫికేషన్ ఫారం నమోదు చేయించాలి అని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఓట్లు తొలగించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఓటర్ల వివరాలను ఎన్నికల అధికారులకు అందించాల్సిన బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లపైనే ఉందన్నారు. ఈ నెల 30లోగా నూటికి నూరు శాతం నియోజకవర్గంలో ప్రక్షాళన పూర్తి కావాలని, అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు కోల్పోవడానికి వీల్లేదని అన్నారు.

# సీసీఐ పునరుద్ధరణపై మీ వైఖరి ఏంటి?

**మొదటిపేజీ తరువాయి**

హామీలను గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతిపాదనలను ప్రస్తావించారు. ఆదిలాబాద్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ చిత్త శుద్ధి లోపం వల్లే జాప్యం జరిగిందని.. సీసీఐపై ఆరు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇటీవలే సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీసీఐ సాధన సమితి బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు / ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసిందని తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ డియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశాం. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ప్లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు కు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా కు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ప్లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు.

# నీట్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్, జూలై 22, సిరి న్యూస్:**



నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ చీఫ్ కల్వకుంట్ల కవిత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో నీట్ లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. పరీక్షను సక్రమంగా నిర్వహించలేక పోయిన కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై దాష్టీకానికి పాల్పడిందని విమర్శించారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, విద్యార్థినులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని కవిత పేర్కొన్నారు. విద్యార్థినులను రోడ్లపై పరుగులు పెట్టించి రక్తం వచ్చేలా కొట్టడం అత్యంత అమానుషమని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారత్‌లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా 25 లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని, 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనలకు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నిస్తూ, విద్యార్థుల మరణాలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పోలీసుల దాష్టీకాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని, విద్యార్థులపై విరిగిన ప్రతి లాఠీకి, వారు చిందించిన ప్రతి రక్తపు చుక్కకు ప్రజలు ఓటు రూపంలో సమాధానం చెబుతారని కవిత వ్యాఖ్యానించారు. విద్యార్థుల పట్ల ఇలాంటి వైఖరిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని అన్నారు. నీట్ లీకేజీకి బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదని, వారి సమస్యలను బలప్రయోగంతో అణచివేయకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కల్వకుంట్ల కవిత కోరారు.

# హాస్పిటల్ నుంచి ట్రైనీ ఐపీఎస్ డిశ్చార్జి

**హైదరాబాద్, జూలై 22, సిరి న్యూస్:**

మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మూడు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆయనను నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించగా, ఆరోగ్యం మెరుగుపడటంతో వైద్యులు ఆసుపత్రి నుంచి విడుదల చేశారు.

**దర్యాప్తు ముమ్మరం**

ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన అనంతరం తనపై వచ్చిన ఆరోపణలపై స్పందించేందుకు ఉదయ్ కృష్ణారెడ్డి నిరాకరించారు. మరోవైపు కేసు దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. బాధితురాలైన మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణి వాంగ్మూలాన్ని షీ టీమ్ అధికారులు ఇప్పటికే నమోదు చేశారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఉదయ్ కృష్ణారెడ్డి తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా, ఆ పిటిషన్‌పై విచారణను న్యాయస్థానం సోమవారానికి వాయిదా వేసింది. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్' దాడి సిగ్గుచేటు!





## బీరంగూడ కమాన్ వద్ద కాంగ్రెస్ రాస్తారోకో!

- కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు
- విద్యార్థులపై లాఠీ ఛార్జ్ అత్యంత బాధాకరం
- హక్కుల కోసం పోరాడితే లాఠీ దెబ్బలా
- కాట శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో భారీ ధర్నా

**అమీన్పూర్ జులై 22 సిరి న్యూస్**

అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బీరంగూడ గుట్ట కమాన్ వద్ద బుధవారం విద్యార్థులపై దాడికి నిరసనగా రోడ్ ఎక్కిన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టు మరియు ఆయన పై జరిగిన దాడిని నిరసిస్తూ బీరంగూడ కమాన్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపాటు విపక్ష నేతల గొంతు నొక్కి ఎందుకు కేంద్రం కుట్ట చేస్తోందనీ , రాహుల్ గాంధీ పై దాడి చేయడం , ప్రజాస్వామ్యానికి తీరని కలంకమని, ఇది తీవ్ర సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు. ఢిల్లీలో విద్యార్థులకు మద్దతుగా వారికి న్యాయం జరగాలని గాందేయ మార్గంలో నిరసన చేస్తే అక్రమంగా అరెస్టు చేసి దౌర్జన్యానికి పాల్పడింది, అని అన్నారు. దేశంలో బిజెపి పది సంవత్సరాల కాలంలో ఏడు కోట్ల విద్యార్థుల జీవితాలతో , బిజెపి ప్రభుత్వం ఆటలాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బిజెపి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, మన్నే రవీందర్, ప్రతాప్ రెడ్డి, రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, సదానందం, చంద్రారెడ్డి, మహేష్ గౌడ్,అనిల్ గౌడ్, నరేష్ యాదవ్, మున్నా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

## పిల్లల చేతిలో పనిముట్లు కాదు పుస్తకాలు ఉండాలి.

- బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు.
- ఆపరేషన్ ముస్కాన్‌లో 78 మంది చిన్నారులకు రక్షణ.
- జిల్లాలో 50 కేసుల నమోదు.
- ఆపరేషన్ ముస్కాన్ బృందాల సమస్యలు, సవాళ్లను అడిగి తెలుసుకున్న ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.




**మెదక్ జూలై,22(సిరి న్యూస్)**

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని,వారి బాల్యాన్ని పనులకు కాకుండా విద్యకు అంకితం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు. బాలల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ వల్ల దేశ భవిష్యత్తు అంధకారంగా మారే ప్రమాదం ఉందని, ప్రపంచంలో అత్యధిక యువ జనాభా కలిగిన దేశాల్లో భారత్ ముందంజలో ఉందని, ఈ యువతే దేశ భవిష్యత్తుకు బలమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుంచి నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వెంటనే రక్షించాలని అధికారులను ఆదేశించారు. రక్షించిన చిన్నారులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరు పరిచి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో సంరక్షణ గృహాలకు తరలించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన 20 రోజుల్లో జిల్లాలో 78 మంది చిన్నారులను రక్షించినట్లు ఎస్పీ తెలిపారు. రక్షించిన చిన్నారులను సీడబ్ల్యూసీ ముందు హాజరు పరిచి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం అప్పగించినట్లు పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థకు సంబంధించి జిల్లావ్యాప్తంగా 50 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ బృందాలు విధులు నిర్వహించే సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించడం, బాల కార్మికులను గుర్తించడం, రక్షణ చర్యలు చేపట్టే సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను బృంద సభ్యులను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఉన్న సమయంలో ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సహకారం అందిస్తామని ఎస్పీ సూచించారు.బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. బాలల భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలలతో పనులు చేయించే యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.సమన్వయ సమావేశంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ జార్జ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సతేంద్ర ప్రసాద్, విద్యా, వైద్య శాఖల అధికారులు, ఎన్‌జీవో ప్రతినిధులు, రెండు డివిజన్లకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీ-చార్జ్ అమానుషం

- ప్రశ్నించే గొంతుకలను అణచొద్దు.
- నీట్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చ జరపాలి.
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి.
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.

**మెదక్ జూలై,22(సిరి న్యూస్)**



ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను వినాలే తప్ప, బలప్రయోగంతో నిరసనలను అణచివేయకూడదని సూచించారు.నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, పార్లమెంట్‌లో విద్యార్థుల సమస్యలు, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ నిర్వహించాలని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో విద్యార్థుల ఆందోళన సందర్భంగా జరిగిన ఘటనలపై స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని, నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పారదర్శక పరీక్షా విధానాన్ని అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని పద్మా దేవేందర్‌రెడ్డి కోరారు.

## ఉపాధ్యాయులకు ముగిసిన మూడు రోజుల శిక్షణ




**మునిపల్లి, జూలై 22 (సిరి న్యూస్):**

మునిపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహించిన తొలి విడత వృత్త్యంతర శిక్షణ బుధవారం విజయవంతంగా ముగిసింది. తెలంగాణ మోడల్ స్కూల్, మునిపల్లిలో మండల విద్యాధికారి భీమ్ సింగ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిక్షణలో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ ప్రాధాన్యతలు, కనీస అభ్యసన సామర్థ్యాల సాధన, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన, విద్యార్థి కేంద్రిత అభ్యసన విధానాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలని సూచించారు. జిల్లా రిసోర్స్ పర్సన్ చంద్రమౌళి మాట్లాడుతూ తెలుగు, ఆంగ్లం, గణిత బోధనలో విద్యార్థి కేంద్రిత పద్ధతులను అనుసరించి కనీస అభ్యసన సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్‌లు సంతోషమ్మ, సాయిలు, అనురాధ, ఉమారాణి తదితరులతో పాటు మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 25న ఏకలవ్య జయంతి వేడుకలు



ముస్సిపల్ చైర్మన్ కు ఆహ్వానం

**గుమ్మడిదల, జూలై 22( సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 25న నిర్వహించనున్న శ్రీ ఏకలవ్య జయంతి వేడుకలకు హాజరుకావాలని ఎరుకల సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ జూలై 25న గుమ్మడిదల మున్సిపాలిటీ 11వ వార్డులోని ఎరుకల సంఘం ఆవరణలో శ్రీ ఏకలవ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ కత్తుల రమేష్, కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్, నాయకులు సత్యనారాయణ, హుస్సేన్, ఎరుకల సంఘం అధ్యక్షుడు వినోద్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కు కొత్త ఎస్ ఐ..

### బాధ్యతలు చేపట్టిన బి. కరుణాకర్ రెడ్డి

**వెల్దుర్తి,జులై 22, (సిరి న్యూస్):**



మెదక్ జిల్లా వెల్దుర్తి పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్‌స్పెక్టర్‌గా బి. కరుణాకర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకే అత్యంత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అందుబాటులో ఉండే పారదర్శక పోలీసింగ్ అందిస్తూ వారి సమస్యలకు వెంటనే స్పందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేటు పాఠశాలలపై దౌర్జన్యాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**మేడ్చల్ :** ప్రైవేట్ పాఠశాలల పై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ట్రస్మా నాయకులు మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమెకు సంఘం ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘాల పేరుతో, కుల సంఘాల పేరుతో, ఆర్టిఐ యాక్టివిస్టుల పేరుతో పాఠశాల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. డబ్బు వాసులే ప్రధానంగా ఇలాంటివారు పాఠశాలల నిర్వహకులను ఇబ్బంది చేస్తున్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తాజాగా ఉప్పల్ ప్రాంతంలో కొందరిపై కేసులు నమోదు అయినట్లు కూడా ఆమెకు తెలిపారు.

# రాహుల్ అరెస్టు..రగిలిన హస్తం..

- మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఆగ్రహ జ్వాల..
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టుపై భగ్గుమన్న నేతలు..
- మోదీ దిష్టిబొమ్మల దహనంతో నిరసనలు..
- చలో లోక్‌భవన్‌కు భారీగా తరలిన శ్రేణులు..
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్..
- కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన..






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జులై 22 ( సిరి న్యూస్ ):**

ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం ముందు నిర్వహించిన నిరసన సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాను మంగళవారం ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్న ఘటనపై తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీనికి నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు బుధవారం మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి ఆందోళనకు దిగారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ పలు ప్రాంతాల్లో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టి బొమ్మలను దహనం చేసి కార్యకర్తలు తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారు. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, శేరిలింగంపల్లి, మేడ్చల్, ఉప్పల్, ఘట్‌కేసర్, హయత్‌నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, బాలానగర్, పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ ఏకకాలంలో నిరసనలు జరగడం విశేషం. అనంతరం కార్యకర్తలు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో లోక్ భవన్ నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

**నేతల ఆగ్రహం..మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,రాజీనామా డిమాండ్..**

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ప్రతిపక్ష నాయకులపై కక్షపూరిత చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష నేతలను బలవంతంగా బస్సుల్లోకి ఎక్కించి తరలించడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని వారు మండిపడ్డారు. జాతీయ స్థాయిలో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్, యూజీ 2026 ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని పునరుద్ఘాటించారు. విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జి వ్యవహారంపై కూడా నేతలు మండిపడుతూ, ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు..

**భారీ జనసమూహం, హోరెత్తిన నినాదాలు..**

ఈ ఆందోళనల్లో కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిగ్గరగా నినాదాలు చేశారు.నియంతృత్వం నశించాలి రాహుల్ గాంధీని విడుదల చేయాలి అంటూ చేసిన నినాదాలతో ఆయా ప్రాంతాలు మార్మోగాయి. జిల్లా వ్యాప్తంగా ఒక్కసారిగా వెల్లువెత్తిన ఈ నిరసనలు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీశాయి..

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ ధర్నా..

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: కొల్కురి నరసింహారెడ్డి

**పటాన్‌చెరు, జూలై 22 (సిరి న్యూస్):**



పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంకా గాంధీల అరెస్టును నిరసిస్తూ, నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ, పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్కురి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పటాన్‌చెరు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు మద్దతుగా శాంతియుత నిరసన చేపట్టిన రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత స్వీకరించి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ధర్నా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, కాంగ్రెస్ నాయకులు సాయిలు ముదిరాజ్, రవి ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ సింగ్, అక్షిత్, శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ నాయకులు రతన్ సింగ్, వినోద్, పవన్ సింగ్, మహిళా కాంగ్రెస్ నాయకులు జ్యోతి, కల్పన, ప్రభావతి, రాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను మోసం చేస్తున్న బిజెపిని గద్దె దించాలి

- నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి.
- విద్యార్థులపై లాటిఛార్జ్ చేయడం అమానుషం.
- ప్రధానమంత్రి,కేంద్ర విద్యా శాఖ మంత్రి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన.
- విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి.
- మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివన్నగారి ఆంజనేయులు గౌడ్.



**మెదక్ జూలై, 22( సిరి న్యూస్)**

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే తత్వం ప్రతి భారతీయుడి జన్మహక్కని,ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం దుర్మార్గమైన చర్య అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ధ్వజమెత్తారు.ఢిల్లీలో విద్యార్థులు తమ న్యాయమైన సమస్యల సాధన కోసం శాంతియుతంగా నిరసన చేపడితే విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అప్రజాస్వామికమన్నారు.వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త నిరసనలో కార్యక్రమం లో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను వినాలే తప్ప, బలప్రయోగంతో నిరసనలను అణచివేయకూడదని సూచించారు.నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, పార్లమెంట్‌లో విద్యార్థుల సమస్యలు, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ నిర్వహించాలని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో విద్యార్థుల ఆందోళన సందర్భంగా జరిగిన ఘటనలపై స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని, నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పారదర్శక పరీక్షా విధానాన్ని అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ నేతలను మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించగా పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొండయ్యగారి పరశురామ్ గౌడ్,కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు సుఫీ జానీ,కౌన్సిలర్ శివ రామకృష్ణ,మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కానుగు భూపతి రాజ్, పట్టణ అధ్యక్షులు గంగాధర్,చంద్రపాల్, బొజ్జ పవన్, భరత్ గౌడ్, మహేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, సుభాష్ చంద్రబోస్,సర్పంచులు నాయకులు తదితరులు ఉన్నారు.




## జోగిపేట ఉన్ని సంఘం అధ్యక్షుడు గా రోడ్డ కృష్ణయ్య

**జోగిపేట,జూలై 22(సిరి న్యూస్):**



జోగిపేట ఉన్ని సంఘం నూతన అధ్యక్షుడిగా రోడ్డ కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఎన్నికల అధికారి నిర్మల రాజకుమారి అధ్యక్షతన నూతనంగా గెలుపొందిన డైరెక్టర్లతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన పాలకవర్గా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రోడ్డ కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా బి. సంగమేశ్వర్, కార్యదర్శిగా జుట్టు నరసింహులు, కోశాధి కారిగా గొల్ల నారాయణ, డైరెక్టర్లుగా దండు నర్సింలు,పి. సత్యనారాయణ, బి. సాయిలు, డి. పెంటమ్మ, బుచ్చమ్మ లను ఎన్నుకున్నారు. నూతన పాలకవర్గం సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చేయించారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి



**వెల్దుర్తి,జులై 22, ( సిరి న్యూస్ )**

మెదక్ జిల్లావెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్, అధ్యక్షులు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి, వెల్దుర్తి మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను టి పి సి పి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తో కలిసి గ్రామంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశం నిర్వహించారు. అన్వేష్ రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ పేరుతో అనుకూలమైన ఓట్లను తొలగించి ఎన్నికలలో లబ్ది పొందాలని చూస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరిగిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియలు అనుకూలమైన ఓట్లను తొలగించడం వల్లే బిజెపి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ ఓట్ల పేరుతో పేరు తొలగించకుండా కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా 80% ఎస్ ఐ ఆర్ పూర్తయిందని 100% పూర్తి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. అనంతరం వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో సాంస్కృతిక కళ చైర్మన్ వెన్నెల మానేపల్లి గ్రామంలో ఎస్ ఐ ఆర్ పనితీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఒక్క ఓటు పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని బి ఎల్ ఎ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిసిసిపి కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి,నల్ల చెరువు శేఖర్ గౌడ్, శివలింగం, మాజీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ పవన్ యాదవ్, జెగ్గ శంకరయ్య, దుర్గా గౌడ్, బంజ రవి, మహిళా జిల్లా అధ్యక్షురాలు ముక్తా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు!



**జిన్నారం జులై 22 సిరి న్యూస్**

అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో పర్యటించిన మంత్రి వివేక్ వెంకటస్వామి ని బుధవారం కలిసి ఘనంగా సత్కరించిన బొల్లారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, పలువురు నాయకులు, ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ బొల్లారం ప్రాంత సమస్యల ప్రస్తావన బొల్లారం మరియు పరిసర ప్రాంతాల్లోని మౌలిక వసతులు సమస్యలు రోడ్లు,డ్రైనేజ్ మరియు తాగునీటి ఎద్దటి తదితర ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. కార్యకర్తల సమిష్టి కృషి ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లడంలోనూ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం శ్రమిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాల పెంపే లక్ష్యంగా శిక్షణ

### ముగిసిన ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ తొలి విడత శిక్షణ




**గుమ్మడిదల, జూలై 22 (సిరి న్యూస్):**

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారంలో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ (ఫస్ట్ స్పెల్) మూడు రోజుల శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్, మండల విద్యాధికారి పాలీనా అధ్యక్షతన విజయవంతంగా ముగిసింది. శిక్షణ కార్యక్రమంలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీలో భాగంగా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో రెమిడియల్ ప్రోగ్రామ్‌ను సబ్జెక్టుల వారీగా అమలు చేసే విధానాలపై ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షణ అందించారు. ఎక్సెల్ ప్రోగ్రామ్, స్కూల్ సేఫ్టీ, సమ్మిళిత విద్య, కమ్యూనికేట్ ఇన్ ఇంగ్లీష్, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమైన బోధనా నైపుణ్యాలు, తరగతి గది నిర్వహణ, అభ్యసన ఫలితాల మెరుగుదల వంటి అంశాలపై కూలంకషంగా అవగాహన కల్పించారు. విద్యార్థి సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు పాటించాల్సిన మెలకువలను శిక్షణలో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు టేకులపల్లి సునీత, ఝాన్సీ లక్ష్మి, నాగరాజు, సిద్దయ్య వివిధ అంశాలపై శిక్షణ అందించగా, మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి

- విద్యార్థుల గొంతును అణచివేయాలని చూస్తోంది
- రాజీవ్ గాంధీ అరెస్ట్ కక్షపూరితము
- NSUI జిల్లా నాయకులు హరీష్ వర్ధన్

**నర్సాపూర్, జూలై 22: (సిరి న్యూస్)**





నిట్ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలం చెందిందని విద్యార్థులు నిరసన తెలుపుతూ వారిపై లాఠీచార్జి భాషవ వాయువు. ప్రయోగించడం విద్యార్థులు గాయాలు కావడం వారికి మద్దతుగా ఏ ఐ సి సి అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న కార్యక్రమం సందర్భంగా ఆయనను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని NSUI జిల్లా నాయకులు హరీష్ వర్ధన్ తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ప్రతిపక్ష నాయకులు సైతం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును హరిస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం మంచిది కాదని జాతీయ నాయకుడికే భద్రత,లేక హక్కులకు గౌరవం లేని పరిస్థితి ఉంటే, సామాన్య ప్రజలు, విద్యార్థులకు ఎలాంటి రక్షణ కల్పిస్తారో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిట్ పరీక్షల నిర్వహణలో మోడీ ప్రభుత్వం పదేపదే విఫలమవుతోందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలు, నిర్వహణలో లోపాలు, విద్యార్థుల ఆందోళనలను పట్టించుకోకపోవడం వంటి అంశాలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తుంటే, వారిని దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని హరీష్ వర్ధన్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని అణచివేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ప్రజల గొంతును అణచి వేయడం, ప్రతిపక్షాలపై కక్షసాధింపు రాజకీయాలు చేయడం, విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజావ్యతిరేక విధానాలకు తగిన సమయంలో ప్రజలే ప్రజాస్వామ్యబద్ధంగా సమాధానం చెబుతారని ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయడం దేశ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడే ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు. అని అన్నారు

**హరీష్ వర్ధన్**
**NSUI జిల్లా నాయకులు**

# ప్రజా సమస్యలు పట్టించుకోండి..!




- ప్రచార రాజకీయాలకు బ్రేక్ వేసి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రజల డిమాండ్
- గ్రంథాలయం, బస్టాండ్, అడ్డా కూలీల స్థలం, పారిశుద్ధ్యం వంటి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

**గుమ్మడిదల, (సిరి న్యూస్):**

ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ప్రచార రాజకీయాలకే పరిమితం కాకుండా, ప్రజల నిత్యజీవిత సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని గుమ్మడిదల మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. నిత్యం ఏదో ఒక వివాదాస్పద అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రచారంలో నిలవడం కంటే, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపట్టాలని వారు సూచిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో రహదారులు దెబ్బతినడం, డ్రైనేజీ సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు, చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం వంటి సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యల పరిష్కారంపై పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**ప్రజలు ప్రస్తావిస్తున్న ప్రధాన సమస్యలు**

పారిశ్రామిక ప్రాంతంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న గుమ్మడిదలలో ఇప్పటికీ ప్రభుత్వ గ్రంథాలయం లేకపోవడంతో నిరుపేద విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధునిక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వారు ఎన్నో ఏళ్లుగా కోరుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన బస్టాండ్ లేక ప్రయాణికులు ఎండ, వర్షాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి కోసం ప్రతిరోజూ రోడ్డుపై వేచి ఉండే అడ్డా కూలీల కోసం ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని కూలీలు కోరుతున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చెత్త సేకరణ వాహనాలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తున్నారు.

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకేనా?**

ప్రజాప్రతినిధులు కేవలం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రచారం కంటే ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాప్రతినిధుల అసలైన బాధ్యత అని గుమ్మడిదల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పాలకవర్గం ఇప్పటికైనా స్పందించి పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# నల్లచెరువుకు కొత్త కళ..

- నల్లచెరువు అభివృద్ధికి శ్రీకారం..
- హైడ్రాకు ఎమ్మెల్యే కృష్ణారావు కీలక ఆదేశాలు..
- ప్రజా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి..
- నిర్లక్ష్యం చేస్తే ప్రత్యామ్నాయ చర్యలు..



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జులై 22 ( సిరి న్యూస్ ):**

కూకట్‌పల్లి నల్లచెరువు అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు వెంటనే కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం నల్లచెరువును పరిశీలించిన ఎమ్మెల్యే.. అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



నల్లచెరువు వద్ద ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు, మంచినీటి వసతి, ఇండోర్ స్టేడియం, యోగా కేంద్రం నిర్మాణాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని హైడ్రా అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం జరిగితే సహించేది లేదని, ప్రజలకు అవసరమైన సదుపాయాల కోసం తన సొంత నిధుల నుంచి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే నల్లచెరువు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైడ్రా ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇప్పటికే చేపట్టిన పనుల్లో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. నల్లచెరువు నిర్వహణలో నిర్లక్ష్యానికి చెక్ పెట్టేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. చెరువు మొత్తం నిర్వహణ బాధ్యతలను జీహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా నల్లచెరువును మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు, జనరల్ సెక్రటరీ ప్రభాకర్, సీనియర్ నాయకులు తులసీరావు, కాలనీ సంఘాల ప్రతినిధులు, హైడ్రా అధికారులు పాల్గొన్నారు..

# రాహుల్ అరెస్టు..కేంద్రంపై కాంగ్రెస్ గర్జన..

- రాహుల్ అరెస్టుపై కాంగ్రెస్ భగ్గుమంది..
- నీట్ లీక్ పై కేంద్రంపై నిప్పులు..
- నల్ల బ్యాడ్జీలతో మందమర్రిలో నిరసన..
- విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 22 (సిరి న్యూస్)**



నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టుతో పాటు యువత, మహిళలపై లాఠీచార్జిని ఖండిస్తూ మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. అనంతరం రఘునాథ్ రెడ్డి, మంద తిరుమల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, బండి సదానందం యాదవ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గోపతి భానేష్ మాట్లాడుతూ, నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రం లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువత, మహిళలపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. అదే విధంగా నిరసనలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ సహా ఇతర ఎంపీలతో దురుసుగా వ్యవహరించడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.

యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. ఓటు చోరీ, సీటు చోరీలతో పాటు ప్రాంతీయ పార్టీలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అమలు సంచాలక సంస్థ, కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ విపక్ష నాయకులను వేధిస్తున్నారని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ప్రజల పక్షాన, విద్యార్థుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని, నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యులపై చర్యలు తీసుకుని కేంద్ర విద్యాశాఖ మంత్రిని పదవి నుంచి తప్పించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి



**తాండూర్:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని తాండూర్ తహశీల్దార్ యు.జ్యోత్స్న బీఎల్ఓలకు సూచించారు. బుధవారం తాండూర్ ఎంపీడీఓ సమావేశ మందిరంలో బీఎల్ఓలు, బీఎల్ఏలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు ఉండి స్థానికంగా నివసిస్తున్న వారి వివరాలను పరిశీలించి నమోదు పూర్తి చేయాలని, గ్రామాల్లో అర్హులైన ఓటర్లు ఎవరూ మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఫారం-6, ఫారం-8 ద్వారా కొత్తగా ఓటరు నమోదుకు అవకాశం ఉందని తెలిపారు. తాండూర్ మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 90 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని బీఎల్ఓలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ జె.కల్పన, ఆర్ఐలు బి.పద్మజ, టి.మురళీధర్ రావు, మండలంలోని బీఎల్ఓలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

# డీసీపీ దృష్టిలో తాండూర్ స్టేషన్..





- తాండూర్ స్టేషన్ పై డీసీపీ ఆకస్మిక తనిఖీ..
- పెండింగ్ కేసులపై కఠిన ఆదేశాలు..
- సీసీ కెమెరాలు,రాత్రి గస్తీపై ప్రత్యేక దృష్టి..
- సైబర్ నేరాలు, మత్తుపై అవగాహన పెంచాలని సూచన..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 22 (సిరి న్యూస్)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని తాండూర్ పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీసు పనితీరును సమీక్షించారు. పెండింగ్ కేసుల పురోగతి, శాంతిభద్రతలు, సైబర్ నేరాల నియంత్రణ, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, రాత్రి గస్తీ బలోపేతంపై కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీ ఎగ్గడి భాస్కర్‌కు సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఫిర్యాదుల స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ రికార్డులు, నేరాల నమోదు వివరాలు, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరాల నమోదు పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాల దృశ్యాలను నిరంతరం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచడంతో పాటు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, సైబర్ నేరాల నివారణ, మత్తు పదార్థాల నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. అలాగే రహదారి భద్రత, హెల్మెట్, సీటు బెల్టు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలు, గ్రామపంచాయతీలు, జాతీయ రహదారి పరిసరాల్లో ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థతో పాటు సంబంధిత శాఖలతో సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం రాత్రి గస్తీని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. తనిఖీల్లో ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీ నీట్ విద్యార్థుల పోరాటానికి సీపీఎం మద్దతు

**కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్**



**సత్తుపల్లి:** ఢిల్లీలో నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంపై పోరాడుతున్న విద్యార్థులకు సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా వేంసూరు మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. మండల కమిటీ సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్రావు మాట్లాడారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని ఖండించారు. 2014 నుంచి పలు జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అవుతూ రావడంతో కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. నీట్ పరీక్ష లీకేజీతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, ప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అర్వపల్లి గోపాలరావు, కొత్తా సత్యనారాయణ, ఎండిమందల వెంకటేశ్వరరావు, మోరంపూడి వెంకటేశ్వరరావు, అర్వపల్లి వెంకటేశ్వరరావు, కావూరి సుదర్శన్, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, కొత్తా అప్పారావు, ఎలిగినేని రాంబాబు, బేతిని నాగేశ్వరరావు, చెన్నయ్య, రావుల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న ఏకలవ్య జయంతి వేడుకలు

## మున్సిపల్ చైర్మన్‌కు ఆహ్వానం

**గుమ్మడిదల, జూలై 22(సిరి న్యూస్):**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 25న నిర్వహించనున్న శ్రీ ఏకలవ్య జయంతి వేడుకలకు హాజరుకావాలని ఎరుకల సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ జూలై 25న గుమ్మడిదల మున్సిపాలిటీ 11వ వార్డులోని ఎరుకల సంఘం ఆవరణలో శ్రీ ఏకలవ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ కత్తుల రమేష్, కో-ఆప్షన్ సభ్యుడు ఫయాజ్, నాయకులు సత్యనారాయణ, హుస్సేన్, ఎరుకల సంఘం అధ్యక్షుడు వినోద్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో ఆవు మృతి



**నేరడిగొండ (ఇచ్చోడ):** ఇచ్చోడ మండలంలోని సాత్ నంబర్ గ్రామానికి చెందిన నిరుపేద రైతు బారిగే తుక్కారాంకు చెందిన ఆవు పాము కాటుకు గురై బుధవారం మృతి చెందింది. గ్రామ సర్పంచ్ రమేష్ రాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎప్పటిలాగే మేత కోసం పొలానికి వెళ్లిన ఆవును పాము కాటేయడంతో అది అక్కడికక్కడే మృతి చెందింది. జీవనాధారమైన ఆవు ఒక్కసారిగా మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.40వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. ఉన్న ఒక్క ఆవును కోల్పోవడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడిందని, ప్రభుత్వం స్పందించి బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమి అక్రమిస్తే ఊరుకునేది లేదు!

## కూల్చివేతలతో హెచ్చరికలు!

**జిన్నారం జులై 22 సిరి న్యూస్**

జిన్నారం మండల కేంద్రంలోని కిష్టాయపల్లి, కాజిపల్లి పరిధిలోని ప్రభుత్వ సర్వే నంబర్లలో అక్రమంగా నిర్మించిన 60 గజాల ఇల్లను తహసిల్దార్ ఆదేశాల మేరకు బుధవారం ఆర్ ఐ ఆధ్వర్యంలో జెసిబిలతో పూర్తిగా నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంథోనీ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అక్రమిస్తే , ఎంతటి వారైనా ఊరుకునేది లేదు, చట్టపరమైన తీవ్ర చర్యలు తప్పవు, అని స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ప్రజలకు విజ్ఞప్తి ప్లాట్లు లేదా ఇల్లు కొనుగోలు చేసే ముందు ఆ స్థలం ప్రభుత్వాన్నిదా ,లేక ప్రైవేట్ వ్యక్తులదా అనేది రెవెన్యూ కార్యాలయంలో సరిచూసుకోవాలని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. నిరంతర నిఘ ఇకపై మండల వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలపై ప్రత్యేక నిగా ఉంచుతామని ఎక్కడైనా కొత్తగా అక్రమనలు వెలిస్తే,వెంటనే కూల్చివేస్తామని హెచ్చరించారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పోషకాల గని ఉసిరి..

ఉసిరి.. పోషకాల గని. దీనిని ఊరగాయలు, మార్మాలాడే, మిఠాయి, రసం, చ్యవన్‌ప్రాష్ రూపంలో వినియోగిస్తారు. ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్, క్యాన్సర్ నిరోధక, శోథ నిరోధక లక్షణాలకు ఉన్నాయి. ఇది అత్యంత శక్తివంతమైన పండ్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. అనేక వ్యాధులను నయం చేయడానికి ఉసిరిని వాడుతుంటారు. ఉసిరిలోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఇవాళ ఉసిరి వల్ల కలిగే 6 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.



కార్తికమాసంలో ఉసిరి సందడి మొదలవుతుంది. ఉసిరిలో.. షడ్రసాలలోని ఉప్పు తప్పింటి మిగిలిన అన్ని రుచులూ ఉంటాయి. ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అందరికీ తెలుసు. చాలా మంది ఉసిరిని రెగ్యులర్‌గా తీసుకుంటూ ఉంటారు. ఉసిరి జ్యూస్ తాగినా , ఎండబెట్టి వరుగులు చేసినా, మురబ్బా చేసినా, రోటి పచ్చడి చేసినా, నిల్వ ఉండే ఊరగాయ చేసినా దీనిలోని పోషక విలువలు పదిలంగానే ఉంటాయి. ఉసిరిని సింపుల్‌గా సూపర్ ఫుడ్ అని పిలవచ్చు. ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం చాలా ఎక్కువ. దీనిలో విటమిన్ సీ, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, కెరోటిన్, బీ–కాంప్లెక్స్‌తోపాటు ఇతర విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఔషధ గుణాలూ పుష్కలంగా ఉంటాయని నిపుణుల చెబుతున్నారు. ఉసిరి రోజు తీసుకుంటే కలిగే ప్రయోజనాలు తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.





- రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఉసిరిలో పాలీఫెనాల్స్, విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. ఇది శరీరాన్ని వైరస్‌లు, బ్యాక్టీరియా నుండి రక్షిస్తుంది. అంతేకాదు.. ఆక్సీకరణ ఒత్తిడి నుండి కూడా రక్షిస్తుంది. మెరుగైన మెటబాలిజం నిర్వహించడానికి సహాయపడుతుంది.

- రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. టాక్సిన్ చర్మం, జుట్టు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. శరీరంలో శక్తి స్థాయిని తగ్గిస్తుంది. ఉసిరిని తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం, హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. శరీరంలో ఉండే చెడు పదార్థాలను బయటకు పంపిస్తుంది. ఉసిరి కాయలను తినడం వల్ల టాక్సిన్ స్థాయిలను తగ్గించవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉండేందుకు ఉపకరిస్తుంది.

- రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. ఆమ్లాలో ఉండే పాలీఫెనాల్‌లు శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, దీర్ఘకాలిక అనారోగ్య పరిస్థితుల నుండి రక్షిస్తుంది. ఉసిరి.. శరీరాన్ని ఇన్సులిన్ వైపు మరింత రియాక్టివ్‌గా చేస్తుంది. ఇన్సులిన్ శోషణను పెంచుతుంది. ఈ విధంగా రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది. మధుమేహం లక్షణాలను తగ్గించడానికి పచ్చి ఉసిరి తినడం చాలా ప్రయోజనకరం. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది.

- జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. ఉసిరిలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం, విరేచనాలు మొదలైన జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, ఉసిరి తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తుంది. తద్వారా అసిడిటీని నివారిస్తుంది.

- మానసిక ఆరోగ్యానికి మంచిది.. ఉసిరిలో ఉండే ఫైటోన్యూట్రియంట్లు మెదడు కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. అదనంగా, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది జ్ఞాపకశక్తిని పదును పెడుతుంది. ఇది శరీరంలో ఒత్తిడి తగ్గించే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది కనుక ఇది మరింత ఉపయుక్తం అని చెప్పాలి.

- జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.. ఆమ్లాలో విటమిన్ సి, టానిన్లు, అమైనో ఆమ్లాలు, అవసరమైన కొవ్వు ఆమ్లాలు జుట్టు పోషణను అందిస్తాయి. ఉసిరి నూనె జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది. ఇది చుండ్రు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. జుట్టు పీహెచ్ స్థాయిలను బ్యాలెన్స్ చేసి.. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. నెత్తిమీద ఆమ్లా నూనెను మర్దనా చేయడం వల్ల జుట్టు అకాలంగా నెరిసిపోకుండా ఉంటుంది. జుట్టు యొక్క సహజ రంగును కాపాడుతుంది.



# టిప్స్ పాటిస్తేనే పకోడీ కరకరలాడుతుంది

- ఎర్రగా వేగి కరకరలాడుతూ ఉండే ఉల్లిపాయ తీపి మసాలాల పరిమళంతో ఇంకా ఇంకా తినాలనిపిస్తుంది. సాయంత్రాలు టీతో ఉంటో ఆ రుచి అద్భుతంగా ఉంటుంది. చూడ్డానికి బాగా తెలిసిన రెసిపీలా అనిపిస్తుంది, కానీ కొన్ని పద్ధతులు టిప్స్ పాటిస్తేనే పకోడీ గట్టిగా కరకరలాడుతూ ఉంటుంది, లేదంటే మరో రుచితో మెత్తగా పకోడీ తయారవుతుంది కానీ ఈ తీరులో గట్టిగా కరకరలాడుతూ మాత్రం ఉండదు పకోడీ.
- కచ్చితంగా స్వీట్ షాప్ వారి తీరులో కారకరలాడే గట్టి పకోడీ ఇంట్లో చేయాలంటే కింద టిప్స్ చుడండి, అప్పుడు కచ్చితమైన రెసిపీ మీకు తెలుస్తుంది.
- ఉల్లిపాయ: ఉల్లిపాయ చీలికలుగా తరుక్కోవాలి. అంటే ఉల్లిపాయని మధ్యలో కోసి ఆ తరువాత నిలువుగా తరుక్కోవాలి. ఉల్లిపాయలు కూడా మరీ సన్నంగా తరుక్కోకండి. చిప్స్ చీరె స్లైసర్తో ఉల్లిపాయని చేరుకోవచ్చు కానీ మరీ సన్నగా రేకుల్లా వస్తాయ్ ఉల్లిపాయలు, అంత సన్నంగా ఉంటె నూనెలో పకోడీ వేగేలోపే ఉల్లిపాయ మాడిపోతుంది. మీ దగ్గర సైజు అడ్జస్ట్ చేసుకునే స్లైసర్ ఉంటె తప్పకుండా స్లైసర్ వాడుకోవచ్చు.
- పిండి కలిపే తీరు:మసాలాలు ఉల్లిపాయల్లో వేసి పిండితే నీరొస్తుంది ఉల్లిపాయల్లోంచి, అప్పుడు సెనగపిండి బియ్యం పిండి వేసి పిండి గట్టిగా తడిపొడిగా కలుపుకోవాలి. పిండి జారుగా తడితడిగా ఉండకూడదు. పిండి తడి పొడిగా గట్టిగా కాకుండా జారుగా నీరు నేరుగా ఉంటె మీకు గట్టి పకోడీ రాదు, మెత్తని పకోడీ వస్తుంది.
- కాబట్టి పిండుకున్న ఉల్లిపాయల్లో పిండి వేసి ఎక్కువగా వత్తకుండా కలుపుకుంటే సరిపోతుంది.
- నీరు: నిజానికి ఈ గట్టి పకోడీకి అసలు నీరు అవసరంలేదు. అవసరమైతే ఒక్క చెంచా వేసుకోండి చాలు.

**పకోడీ వేసే తీరు:**

- పిడికెడు పకోడీ పిండిని చేతిలోకి తీసుకుని గట్టిగా పిండుతూ నూనెలోకి వదలాలి అప్పుడు చిన్న చిన్న ముద్దలుగా నూనెలోకి పడుతుంది. అంతే గాని పిండిని చిన్న చిన్న ఉండలుగా వేయరు ఈ పకోడీ.

**పకోడీ వేపే తీరు:**

- మరిగే నూనెలో పకోడీ పిండి వేసి మీడియం ఫ్లేమ్ మీదే నిదానంగా వేపుకోవాలి. మీడియం ఫ్లేమ్ మీద వేగితేనే పిండి లోపలి దాకా ఉడుకుతుంది, నీరుగా ఉండే ఉల్లిపాయ ఎర్రగా వేగుతుంది. ఎక్కువ మంట మీద వేపితే పైన రంగొస్తుంది లోపల పిండిగ ముద్దగా నిపిస్తుంది పకోడీ.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

గురువారం
జూలై-23-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 194

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4



## మెదక్ కాంగ్రెస్ ధర్నాకు భారీగా తరలిన నేతలు, కార్యకర్తలు

2

రామాయంపేట, జూలై (22 సిరి న్యూస్) మెదక్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిరసన కార్యక్రమానికి రామాయంపేట మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.




# గుల్షన్ క్లబ్‌లో చట్టవిరుద్ధంగా సభ్యత్వాలు!

సుభాష్ మరణం తర్వాత ఇచ్చిన మెంబర్‌షిప్‌లు చెల్లవు

- ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తికి కొత్త సభ్యత్వాలు ఇచ్చే అధికారం లేదంటున్న బైలా
- 2015 ఎన్నికల్లో గూడూరి ఆంజనేయులుపై 32 ఓట్లతో గెలిచిన నాటి సెక్రటరీ సుభాష్
- 2016 డిసెంబర్ 19న సుభాష్ మృతి..
- ఆ తర్వాత ఇన్‌ఛార్జ్ మొగులయ్య ఇచ్చిన 14 సభ్యత్వాలు రద్దు
- ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తికి కొత్త సభ్యత్వాలు ఇచ్చే అధికారం లేదంటున్న బైలా
- సుభాష్ హయాం వరకు ఉన్న సభ్యులనే ప్రామాణికంగా గుర్తించాలని జనరల్ బాడీ నిర్ణయం
- కుల్షనాబాద్ నుండి గుల్షన్ క్లబ్‌గా అవతరణ
- నాడు చర్చి నిర్మాణం వేళ బస కోసం ఏర్పాటు

3

మెదక్ జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతన, చారిత్రాత్మక గుల్షన్ క్లబ్‌లో అక్రమాల పుట్ట ఒక్కొక్కటిగా బయటపడుతోంది. ఒకవైపు అక్రమ నిర్మాణాలు, అద్దెల ఎగవేతపై దుమారం రేగుతుండగా.. మరోవైపు క్లబ్‌లో అక్రమంగా కేటాయించిన సభ్యత్వాల వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నియమావళికి విరుద్ధంగా ఇన్‌ఛార్జ్‌ల హయాంలో ఇచ్చిన నకిలీ సభ్యత్వాలు చెల్లవంటూ.. బైలా నియమాల ఆధారంగా క్లబ్ ప్రాథమిక సభ్యులు సంచలన తీర్మానం చేశారు. ఈ నెల 19న జరిగిన అత్యవసర జనరల్ బాడీ సమావేశంలో సభ్యులంతా ఏకమై, అక్రమ మెంబర్‌షిప్‌లను రద్దు చేస్తూ సంతకాలతో కూడిన తీర్మానాన్ని ఆమోదించారు.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)

# అమీన్పూర్ అభివృద్ధిపై ప్రత్యేక మార్క్!

రాష్ట్ర కార్మిక'గనుల శాఖ మంత్రి 'గడ్డం వివేక్ వెంకటస్వామి అమీన్పూర్ లో పర్యటన

- మాటలతో కాలయాపన లేదు!
- చేతల్లోనే అభివృద్ధి రూ.16.53 కోట్ల పనులకు శంకుస్థాపనతో మంత్రి వివేక్ గర్జన!
- నాణ్యత తగ్గిన గడువు దాటిన ఊరుకోం!
- ప్రజా అవసరాలే ప్రాధాన్యం!
- ప్రాంత రూపు రేఖలు మారేలా బృహత్తర ప్రణాళిక!
- మాటల ప్రభుత్వం కాదు' పనుల ప్రభుత్వం!



2

అమీన్పూర్ జులై 22 సిరి న్యూస్: అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ 47 పరిధిలో భారీ నిధుల వెల్లువ రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసిన రూ.16.53 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అభి వృద్ధి పనులకు బుధవారం కార్మిక ఉపా ధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లా డుతూ అమీన్పూర్ ప్రాంతాన్ని అ న్ని రంగాల్లోనూ ముం దంజలో ఉంచి మో డల్ జిహెచ్ఎంసి గా తీర్చిదిద్దడమే ప్రభు త్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# వీధి కుక్కల బెడద నివారణ కోసం మున్సిపల్ చర్యలు

వెంటనే స్పందించిన మున్సిపల్ ఛైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా



2



# మెదక్ కాంగ్రెస్ ధర్నాకు భారీగా తరలిన నేతలు, కార్యకర్తలు

**రామాయంపేట, జూలై (22 సిరి న్యూస్)** మెదక్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిరసన కార్యక్రమానికి రామాయంపేట మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టుకు నిరసనగా చేపట్టిన ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల అరెస్టులను ఖండిస్తూ, విద్యార్థులపై జరిగిన దాడిని తీవ్రంగా నిరసించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు గుప్తా, దేవుని రంజిత్, పుట్టి సందీప్, రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, రామాయంపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు. మానే గళ్ళ రామ కృష్ణయ్య , కో ఆప్షన్ సభ్యుడు దేమే యాదగిరి, రామాయంపేట మండల పార్టీ నాయకులు వెంకు గారి శ్రీధర్ రెడ్డి, చింతల యాదగిరి, చింతల స్వామి ,సుందర్ సింగ్, బైరం కుమార్, డాకి స్వామి, కంభంపాటి విప్లవం కుమార్, బైరం శంకర్, చిలుక విరాట్, అబ్బాస్, అక్కల నరేందర్, సుధీర్ గౌడ్, నాగేందర్, మద్దూరి గణేష్, సోహెల్, నితిన్ గౌడ్ తదితరులు ఉన్నారు.





# వీధి కుక్కల బెడద నివారణ కోసం మున్సిపల్ చర్యలు

## వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా

రామాయంపేట, జూలై 22 (సిరి న్యూస్) రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడదను నివారించేందుకు మున్సిపల్ పాలకవర్గం చర్యలు ప్రారంభించారు. ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి, ఆరవ వార్డు లో వీధి కుక్కలు స్వైర విహారం చేసి 11 మందిపై దాడి చేసిన ఘటన నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, పాలకవర్గం సభ్యులు సత్వరం స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించారు. ప్రత్యేక నిపుణుల బృందాన్ని రప్పించి బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని వీధి కుక్కలను పట్టుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. తొలి విడతలో సుమారు 20 వీధి కుక్కలను బంధించి మెదక్‌లోని కుటుంబ నియంత్రణ (Animal Birth Control) కేంద్రానికి తరలించారు. అక్కడ వాటికి శస్త్రచికిత్సలు, అవసరమైన వైద్య చికిత్సలు నిర్వహించిన అనంతరం నిబంధనల ప్రకారం తిరిగి వదిలే ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. వీధి కుక్కల బెడద తగ్గించే దిశగా మున్సిపాలిటీ తీసుకున్న ఈ చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని వారు కోరుతున్నారు. చైర్మన్ గజవాడ నాగరాజు గుప్తా సత్వర స్పందన పై ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.







- మాటలతో కాలయాపన లేదు!
- చేతల్లోనే అభివృద్ధి రూ. 16.53 కోట్ల పనులకు శంకుస్థాపనతో మంత్రి వివేక్ గర్జన!
- నాణ్యత తగ్గిన గడువు దాటిన ఊరుకోం!
- ప్రజా అవసరాలే ప్రాధాన్యం!
- ప్రాంత రూపు రేఖలు మారేలా బృహత్తర ప్రణాళిక!
- మాటల ప్రభుత్వం కాదు 'పనుల ప్రభుత్వం!

# అమీన్పూర్ అభివృద్ధిపై ప్రత్యేక మార్క్!

## రాష్ట్ర కార్మిక 'గనుల శాఖ మంత్రి 'గడ్డం వివేక్ వెంకటస్వామి అమీన్పూర్ లో పర్యటన

అమీన్పూర్ జులై 22 సిరి న్యూస్ : అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ 47 పరిధిలో భారీ నిధుల వెల్లువ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.16.53 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు బుధవారం కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నియోజక వర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి లోని ప్రధానంగా రోడ్లు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, ఆధునిక మురుగనీటి డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి ప్రాజెక్టులు మరియు కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులను వేచ్చించున్నారు, అని తెలిపారు. అమీన్పూర్ ఆదర్శంగా మారాలి వేగం గా విస్తరిస్తున్న అమీన్పూర్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంచి మోడల్ జిహెచ్ఎంసి గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నాణ్యతే ప్రమాణికం పనుల నిర్మాణంలో ఎక్కడ రాజీ పడకూడదని నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ నాణ్యత ప్రమాణాల ప్రకారం పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆయన హెచ్చరించారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం సుదీర్ఘ కాలంగా అమీన్పూర్ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ రహదారుల సమస్యలకు ఈ పనులతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ , జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఏసీపి ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.




# గుల్షన్ క్లబ్‌లో చట్టవిరుద్ధంగా సభ్యత్వాలు!

- ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తికి కొత్త సభ్యత్వాలు ఇచ్చే అధికారం లేదంటున్న బైలా
- 2015 ఎన్నికల్లో గూడూరి ఆంజనేయులుపై 32 ఓట్లతో గెలిచిన నాటి సెక్రటరీ సుభాష్
- 2016 డిసెంబర్ 19న సుభాష్ మృతి..
- ఆ తర్వాత ఇన్‌ఛార్జ్ మొగులయ్య ఇచ్చిన 14 సభ్యత్వాలు రద్దు
- ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తికి కొత్త సభ్యత్వాలు ఇచ్చే అధికారం లేదంటున్న బైలా
- సుభాష్ హయాం వరకు ఉన్న సభ్యులనే ప్రామాణికంగా గుర్తించాలని జనరల్ బాడీ నిర్ణయం
- కుల్షనాబాద్ నుండి గుల్షన్ క్లబ్‌గా అవతరణ
- నాడు చర్చి నిర్మాణం వేళ బస కోసం ఏర్పాటు

## సుభాష్ మరణం తర్వాత ఇచ్చిన మెంబర్‌షిప్‌లు చెల్లవు

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్):
మెదక్ జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతన, చారిత్రాత్మక గుల్షన్ క్లబ్‌లో అక్రమాల పుట్ట ఒక్కొక్కటిగా బయట పడుతోంది. ఒకవైపు అక్రమ నిర్మాణాలు, అద్దెల ఎగవేతపై దుమారం రేగుతుండగా.. మరోవైపు క్లబ్‌లో అక్రమంగా కేటాయించిన సభ్యత్వాల వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నియమావళికి విరుద్ధంగా ఇన్‌ఛార్జ్‌ల హయాంలో ఇచ్చిన నకిలీ సభ్యత్వాలు చెల్లవంటూ.. బైలా నియమాల ఆధారంగా క్లబ్ ప్రాథమిక సభ్యులు సంచలన తీర్మానం చేశారు. ఈ నెల 19న జరిగిన అత్యవసర జనరల్ బాడీ సమావేశంలో సభ్యులంతా ఏకమై, అక్రమ మెంబర్‌షిప్‌లను రద్దు చేస్తూ సంతకాలతో కూడిన తీర్మానాన్ని ఆమోదించారు.

### సుభాష్ మరణం తర్వాత ఇచ్చిన మెంబర్‌షిప్‌లు చెల్లవు..

గుల్షన్ క్లబ్‌కు 2015 సంవత్సరంలో అత్యంత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో సుభాష్, గూడూరి ఆంజనేయులు మధ్య తీవ్రమైన పోటీ నెలకొనగా.. సుభాష్ 32 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి క్లబ్ జనరల్ సెక్రటరీగా ఎన్నుకోబడ్డారు. అయితే దురదృష్టవశాత్తు ఎన్నుకోబడిన సెక్రటరీ సుభాష్ 2016 డిసెంబర్ 19వ తేదీన అకస్మాత్తుగా మరణించారు. ఆయన మరణానంతరం అప్పటివరకు జాయింట్ సెక్రటరీగా ఉండి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన మొగులయ్య, నిబంధనలకు విరుద్ధంగా 14 మందికి కొత్తగా క్లబ్ మెంబర్‌షిప్ లతో మిగతా సభ్యత్వాలు కూడా బైలా ప్రకారం చెల్లవు. ఓటింగ్ ద్వారా ఎన్నుకోబడిన సెక్రటరీగా సుభాష్ జీవించి ఉన్నంత వరకు ఇచ్చిన సభ్యత్వాలను మాత్రమే అసలైనవిగా పరిగణనలోకి తీసుకుంటామని, ఆయన చనిపోయిన తర్వాత ఇచ్చిన 14 సభ్యత్వాలన్నీ చట్ట విరుద్ధమని, అవి చెల్లవని ప్రాథమిక సభ్యులు స్పష్టం చేశారు. కాగా, బైలా ప్రకారం సెక్రటరీ ఆర్డీవో అనుమతి పొందాకే సభ్యత్వాలు ఇవ్వాలి.. కానీ అలా ఇక్కడ అలా జరగలేదు.

### అసలు సభ్యత్వం ఎవరికి ఇవ్వాలి?

గుల్షన్ క్లబ్ బైలా ప్రకారం అసలు సభ్యత్వం ఎవరికి కేటాయించాలనే దానిపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. రోజంతా విధులు నిర్వహించి అలసిపోయే ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు సాయంత్రం వేళల్లో కాసేపు సేదతీరి, మానసిక ఉపశమనం పొందడానికి, క్రీడలు ఆడుకోవడానికి ఈ క్లబ్ వేదికగా ఏర్పాటు చేశారు. క్లబ్‌లో మేధస్సుకు పదును పెట్టే 13 కార్డ్స్ ఆటను 'మైండ్ గేమ్'గా భావించి ఆడుకోవడానికి అనుమతించారు. అయితే మూడక్షరాల పత్తాలాట పూర్తిగా జూదం కిందికి వస్తుందని, క్లబ్ నిబంధనల ప్రకారం అటువంటి జూద క్రీడలను క్లబ్ ఆవరణలో పూర్తిగా నిషేధించినట్లు సభ్యులు వెల్లడించారు. కాగా, ఎలాంటి అర్హత లేని వ్యక్తులకు, ప్రైవేట్ వారికి కూడా సభ్యత్వాలు ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది.

### కుల్షనాబాద్ నుండి గుల్షన్ క్లబ్ వరకు

ఈ క్లబ్ ఏర్పాటు వెనుక ఎంతో ఘనమైన చారిత్రాత్మక నేపథ్యం ఉంది. గతంలో మెదక్ పట్టణంలో ఆసియాలోనే అతిపెద్దదైన చారిత్రాత్మక కేథడ్రల్ చర్చి నిర్మాణం జరుగుతున్న సమయంలో.. మెదక్‌కు వచ్చే



విదేశీ, స్వదేశీ ప్రతినిధులు, అధికారులు బస చేయడం కోసం ఈ ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. నాటి కాలంలో మెదక్ జిల్లా ప్రాంతాన్ని 'కుల్షనాబాద్' అని పిలిచేవారు. ఆ చారిత్రాత్మక పేరు మీదుగానే దీనికి 'గుల్షన్ క్లబ్' అని నామకరణం చేయడం జరిగింది. అంతటి ఉజ్వలమైన చరిత్ర కలిగిన క్లబ్‌ను కొందరు స్వార్థపరులు అక్రమ సభ్యత్వాలు, అవినీతి నిర్ణయాలతో భ్రష్టు పట్టిస్తున్నారని.. ఇప్పటికైనా ఆర్డీవో జోక్యం చేసుకుని సుభాష్‌కాలం నాటి అసలైన సభ్యులతో మాత్రమే పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని సభ్యులు కోరుతున్నారు.